

మనసున మల్లెల మాల లూగెనే' మంద్రంగా ఆన్ చేసిన టేప్ రికార్డర్‌లోంచి భానుమతి భావళబలిత కంఠాన వూపిరి పోసుకుంటోంది కృష్ణశాస్త్రి కవితాత్మ.

అచ్చుపోసిన పేజీలల్లో శేషేంద్రశర్మ ''సీరై పారిపోయింది' హృద్యత కళ్ళగుండా అనువదింపబడుతోంది.

దిన పత్రికలలో రాజకీయ వార్తల మీద సినిమా ప్రకటనలమీద రోజావారీ కార్టూన్ మీద వినోద వాఖ్యానాలు చెలరేగుతున్నాయి.

అరచేతి రేఖలమీద తెలిసీ తెలియని శా ్యంలో భవిష్యత్ జీవిత క్రమపాఠం చెడ్డ స దాపడిపోతోంది.

ఉండి వుండి నెమరేస్తోన్న గతకాలపు అ రి ముచ్చట్ల నడుమ ఆహ్లాదం గెంతులు పె తోంది.

రెండు మూడు క్షణాలు ఆగినట్లే ఆగి మ లీ వదిలించుకుంటో బైలుదేరిన యెక్స్ ప్రె కంపార్ట్‌మెంట్ తలుపు బలంగా నెట్టుకు చటుక్కున లోపలికి ప్రవేశించిందో ఆ రం.

లబోసుకుంటోన్న ఆటవిడుపు వాతావరణంలోంచి అధాట్టుగా తలలు తిప్పి చేష్టలుడిగిన ఆరు జతల కాటుక కళ్ళలోని వెలుగు పాటుకి లేత వూదారంగు దీపం వెలుతురు సాక్షిగా వొక్కటే బొమ్మ.

పొడుగు పొట్టీ కాని విగ్రహం. మోచేతులదాకా ముడిచి పాంట్‌లోకి టక్ చేసిన షర్టు.చెంపలదాకా వొత్తుగా దిగిన సైడ్ లాక్స్. పెద్ద సైజు కళ్ళద్దాలు. మెడ చుట్టూ తిప్పి ముందుకు ముడేసి వొదులుగా జార్చిన మఫ్లర్. చిందరవందరగా నుదిటిని ఆక్రమించిన జుత్తు. ఆదుర్దా భీతీ లేని వాలకం.

అదిగా అఖరిగుక్క పీల్చి వొచ్చినట్లు ప్పున సిగరెట్ వాసన.

ఊప్‌లో నవ్వడిస్తోన్న భానుమతి ాత్రం నోరు నొక్కుకోలేకపోయింది ఆ గంత కుడికేసి.

"పొరపడినట్లున్నారు యిది ఫస్ట్ ్!"

దర్పారాన్ని చాటుతో వో కాటుక కళ్ళ ఆ నోరు చేసుకుంది.

"చీకట్లో యెక్కే హడావిడిలో కెండ్ క్లాసేమోనని సందేహ పడ్డాను— థాంక్ గాడ్!"

వాజాగ్గా వో మారు తలెత్తి చుతో లోగొంతుకన పలికేడు.

"లేడీస్ కంపార్ట్‌మెంటని తె సుకో గలరు"

శేషేంద్రశర్మలో మునిగిన కళ్ళు పులికి వొచ్చిన కదలిక పెదిమలకి పాకి వొ ంది.

"విజానికి...." చూపుడువేలిని కళ్ళజోడు నడుమ వొత్తుతుంటో "తెలుసు!" న్నాడు సమాధానాన్ని వింపాదిగా కత్తిరించి పలికే పంధాలో.

"అంతే!"

బింతవం పౌమ్యత సన్నగిలి తీవ్రత పాత్యం తెచ్చుకోబోతున్న సూచనయి ది.

"యేమీ లేదనే!"

మఫ్లర్ ముడి వో మారు లాగి బిగిం చుతో యెవర్నీ వుద్దేశించనట్లు గాల్లో పలి కాడు.

అంతదాకా నోరు చేసుకోని మిగ వారికి ఆ వాలకం బోధపడినట్లు లేదు. తీ ంగా రెప్పవాల్చని కళ్ళమధ్య ఆపాదమస్తక అత డిని బంధించివేశారు.

"చూతండి మిష్టర్!........"

కొత్త గట్టిగా జోక్యం చేసుక దానికి వుత్రిక్తురాలైనట్లు విటారు. భంగి లోకి మారింది వో ముక్కుపుడక సోయగం

"మీరంగీకరిస్తే చేస్తోన్న రాచ ర్యం అదే!"

రెండు మూడు పార్లు అల్లరిచేష్టగా దీపం ఆర్పుతో వెలిగించడం లాటిది చేశాడు.

"అరాచకంగా జొరబడ్డమేగాదు మర్యాద కూడా తెలీనట్లుంది!"

"పరిచయం సాహసం సరదాల నే!- యేం మీకిష్టం కావా!!" వుక్రోషం ష్ంచే టంత కొంచెదనం అతడి గొంతున.

"గెటవుట్!- ఆడాళ్ళు ఉ మీ పట మా కష్టమైన పదమంటే దయ చేసి బాధ పడొద్దు!"

"పశ్చాత్తాప పడతారు!"

అర్ధనిమీలితరంగా తల కొంచెం పైకెత్తి అరచేతిని పెదిమల రాచుకుంటో అన్నాడు.

"నాన్సెన్స్!"

గౌరవం తోక ముడిచింది. బంగాళీ రింగుల ధర్మాన.

"మీ సెన్స్‌కి సరిజోతలు!"

"ఏమిటి ఆయనతో గోంగూర! కండక్ట ర్ని పిలవడమో చైన్ లాగి దింపించేయ డమో చెయ్యక!!"

అసలు విషయానికి సంసిద్ధత ప్రక టిస్తో ధ్వనించిందో మగజీర రవంత వున్న స్వరం.

"అనవసరంగా చైన్ లాగితే నెల రోజులు జైలు అయిదు వొందల జరిమానా అని విన్నగుర్తు!"

పాంటు జేబులోకి చేతులు పోనిస్తో బెది రింపుగా కళ్ళని పంకించాడు.

నిశ్శబ్దం! నిశ్శబ్దం! నిశ్శబ్దం!

పాయింట్స్ మారుతో పట్టాల మీద జోరుగా లయపడుతో వెడుతోంది ట్రెయిన్. గాజు తలుపు సగం యెత్తి వుంచిన కిటికీ గుండా విసురుగా గాలి దూకుతోంది. జడలు విరబోసుకున్నట్లు సర్వేతోపులు. విరహంతో ఘనీభవించిపోయినట్లు కాటుక కొండలు. వులకని పలకని టెలిగ్రాఫ్ స్తంభాలు. కీచు రాళ్ళ రొద. చీకటి మైదానాలు. వొంతెనల్ని దాటుతోన్నప్పుడు భీకరమైన చప్పుడు. చీకట్లో క్షణికంగా రాజుకుని రాలిపోతున్న నిప్పురవ్వలు. యింజిన్ సుదీర్ఘమైన కూత. వుండి వుండి యిరుప్రక్కల నుంచి వ్యతి రేక దశలో వుధృతంగా దూసుకుపోతున్న యితర రైళ్ళమోత.

"అసలు కంపార్ట్‌మెంట్ తలుపు లాక్ చేయకపోవడమే మన తప్పు."

ఆ ఆగంతకుడి మీద కినుకకి యింకా కునుకు పట్టినట్లు లేదు. యెవరో ఎవరితోనో రహస్యంగా గొణిగేరు.

"తప్పుల్ని గురించి తలచీ వగచీ ప్రయో జనం యేం వుంది. గానీండి...."

"షటప్!"

అతడిని పూర్తిగానివ్వకుండానే అరిచి నంత పని చేసింది చెంగావిచీరె.

వోరగా వేసివున్న కంపార్ట్‌మెంట్ తలుపు విసురుగా నెట్టి బోల్టు బిగించాడు.


WITH

BEST

COMPLIMENTS


FROM



GENERAL

TYRES

AHMEDABAD



"తృప్తి అయిందా!!"

కిసుక్కున నవ్వింది కళ్ళజోడు అమ్మాయి.

"సిగ్గు లేకపోతే సరి!"

వెన్వెంటనే తగిలిన కసురుకి స్వల్పంగా చిన్నబోయిందా నవ్వు.

"ఎందరికో మాటలొచ్చు! కొందరికే నవ్వడం వొచ్చు!"

"అధిక ప్రసంగం!"

ఆ తీవ్రతకి కలత పడనట్లు - తన తేలిక పాటునంతా మౌనంగా నిశ్చల నేత్రాలగుండ పారిస్తోండి పోయాడతడు.

కంపార్ట్‌మెంట్‌లో వాతావరణం బరువెక్కిపోయింది కాస్సేపు. లైన్ ఎక్కడో రిపేరులో వున్నట్లుంది, వేగం తగ్గించుకుని బుద్ధిగా వెడుతోంది ట్రెయిన్ ఎట్టి దీపావళి సూచనై.

"బహుశా అందరూ మాట్లాడ్డం ఐందనుకుంటాను!"

ఆరుగురి వంకా వో మారు కలయజూసి తెగిపోయిన సంభాషణకి పూచీ పుచ్చుకున్నాడు.

ఏ పెదిమనుంచి ఔను లేదు. కాదూ లేదు.

వకటి....రెండు .... మూడు .... చాల క్షణాలు.

స్తబ్ధతతో మునగదీసుకోడానికే నిశ్చయమైనట్లుంది కంపార్ట్‌మెంట్.

'ఎందుకే నీకింత తొందర?!'-ఆగిపోయిన టేప్‌లో భానుమతి గొంతున కొత్త పల్లవి.

"నన్నొక మాట అననిస్తారా?!"

అవసరం లేకపోయినా రిస్ట్‌వాచ్‌కి కీ యివ్వడంలో-తలక్రిందు చేసిన మాగజైన్ శ్రద్ధగా చదవడంలో-కిటికీ బైటకు నిర్వ్యాపకంగా చూడ్డంలో-నిమగ్నమైపోయారు అతని జోలి పట్టనట్లు.

"నేరక చేసిన నా అపచారమేమిటి?!"

అనంగీకారంగానే ఆరు జతల చెవుల్లో అతడి వేడికోలు స్వరం. నిలవేయడానికి మాత్రం పెదిమలు చాలలేదు ఎవరికీ.

"నేను దొంగని కాను! జులాయిని కాను! పిచ్చివాడ్ని కాను! యింకా మీ ఆమోదం దొరకని జస్ట్....వక మానవమాత్రుడ్ని!"

కదలిక వొచ్చి కొసలకి వొత్తిగిలిన ఆరు జతల కాటుక కళ్ళు మళ్ళీ అతడిని ముట్టుకున్నాయి.

ఆ చూపుల్లో ఆందోళన లేదు. వెటకారం లేదు. వెలి లేదు.

"చూడండి మిస్....పరిమళ....ముందుగా మీవాళ్ళో ఫెమినాకి కృతజ్ఞతలు!....అభ్యంతరం లేదు. చైను లాగి నన్ను కంపార్ట్‌మెంట్ నుంచి నెట్టివేయించవచ్చు!"

పరిమళకి మాటల్లేవు. ఫెమినా కవర్ పేజీమీది తన దస్తూరిని బుకాయించలేదు. చైను లాగాలన్న ముందటి దుడుకుకు ప్రాణం రాలేదు.

నేత్రాల ఆకారపు కళ్ళద్దాలు సాదరంగా చూశాయి. వారించను నేస్తులకు మనసుగా లేదు.

"దయచేసి మాట్లాడండి!"

బొంగురువోయి ఆర్తిగా కంపించిన అతడి స్వరంకేసి మార్దవమంతా పోగుపరచి చూశారు ఆరుగురూ.

"మీరు!...."

హేళనగా అనాదరంగా ముభావంగా అతడిపట్ల దోమతెర ఆవలిదృశ్యంలా దోగాడిన కుతూహలం శ్రుతికి తొలిసారి నిలకడ నిజాయితీ పట్టుబడింది.

"బాపూని యేకాంతంగా విడిచిపెట్టని వాడ్ని!"

మేచింగ్ వర్ణంగా-గుండ్రంగా-జ్వాలాకారంగా-విరామబిందువులాగా కుంకుమ దిద్దిన భృకుటి ముడుపుల్లో నాజూగ్గా నలిగిపోయిందతడి శ్లేష.

"వెంకట్రవణంటే నమ్మాలి నా పేరు వరకూ!"

ఏదో కొత్తగా అపుడే అర్ధమయినట్లుగా వక రకమైన సంస్కారపు మెరుపుతో వికసించాయి ఆ ఆడపిల్లల కనుపాపలు.

'అంటున్నది రాధ ఆలకించు మధుర సుధ!........'

"ఆ పాట నా ప్రాణం!"

భానుమతి స్వరానికి పీడ్కోలై చిన్న విరామంతో టేప్‌లోంచి తిరిగి వినొచ్చిన పల్లవికి పులకితుడై చూశాడు రమణ.

టేప్‌రికార్డర్ శ్రుతి పెరిగింది.

కృతజ్ఞతగా కళ్ళు పంకించి చూశాడు రవణ పరిమళ చేతి చలువకి.

"బూడిదలో పన్నీరు!"

"తెలుగు దేశంలో బంగారు పిచికలు మన లేవు గదా?!"

"నువ్విలా వొచ్చేసెయ్యి స్వర్ణా .... ఆయన కూచుంటారు!"

పరిమళ కల్పించుకుంది రవణని కూర్చొండజేసే యత్నంగా.

మధ్యకి తెరచిన ఏదో పుస్తకంలోకి తల వాల్చిన ఆడపిల్లకేసి రవణ కండ్లలోని తదేకత కనిపెట్టిన స్వర్ణ "సీత యం. ఏ. హ్యూమానిటీస్," పరిచయానికి తన పద్ధతి లాటిది ప్రదర్శించింది.

"పలుకే బంగారం!"

తలెత్తిన కళ్ళద్దాలవెనక ఆకస్మిక మౌన మృదంగ నిస్వనం రవణకే గమనం.

"ఆనంద. బి ఏ. మ్యూజిక్."

"ఆ పక్క భైరవి శోభకి ఆశంస!"

గాజులు సడి చేస్తో శేషేంద్రశర్మతోసహా జోడింపబడిన చేతులకేపి అన్నాడు రవణ.

"సుబ్బలక్ష్మి. కాలేజి లైబ్రేరియన్."

"ఈ ఖరీదు కంపార్ట్‌మెంట్ యింత అధిక చక్కని తెలుగుదనాన్ని పోసుకెడుతూండడం—ఐ లవిట్!"

గోరింటాకుతో పండిన అరచేతుల్లోకి ఆర్ద్రమై పలికాడు రవణ.

"భారతి...మా అక్క.... ఆ సెకోర్స్ తనిప్పుడేం చదవడం లేదు."

"చదివిస్తోంది. తనది కాకపోయి వేటికో మీలో విలువ కడుతోంది."

అదో విధమైన పెద్దరకపు హుందాతో భారతి ముఖంలోకి విశ్వాలంగా చూస్తో పలికాడు.

"మీరు జ్యోతిష్కులా!"

రవణ మాటకి చిన్న ఆరాధన కళ్ళల్లో రాజుకుని మాట తొరగా పెదిమల వాలక వుక్కిరిబిక్కిరై కడకి హాస్యానికి పాల్పడింది స్వర్ణ చేప్ ఆఫ్ చేస్తో.

"ముఖ్యంగా ఆడపిల్లల ముందు!

ఆరుగురు ఆడపిల్లల అందమైన అధరాల మీద నవ్వుకి బెట్టుపోయింది. మాటలకి కొదువ పోయింది.

"మీరంతా...."

"దక్షిణాదికి దారి!"

"మధుర....డోన్ట్‌మిస్! యిట్స్ మాన్యుమెంటల్!"

"మీరు చూశారా?"

"చూశాను! - నా ఫ్రెండ్ తీసిన ఫొటోల్లో!"

"చంపేశారు!"

"హతోస్మి. జైలుకెళ్ళను గదా!"

"మనవులకి రాక్షసులకి, తేడా మేమిటండీ?"

"చెలువట్టివ వాళ్ళకి చెట్టునీడయినా చూపిస్తారు రాక్షసులు!"

"బాబోయ్!....బాబోయ్!"

"మంచి తీర్థం! మంచి తీర్థం!"

మూ క్తనరితవం పోయి కలివిడి తనాల గడియ విడింది.

"యింతకూ మీరు ఎందాకా?"


"జీవితం అంచుదాకా!"

"బాల యోగులా!"

"మన్నించాలి నా వయస్సు ముప్ఫయ్!"

"పర్లేదు మన సిన్మా హీరోల వయసులో సగం!"

"మగవాడి వయసు మీద వ్యాఖ్యలు కూడవు!"



వెలిగే జువ్వలలోన
విరిసే రవ్వలవాన

ఫొటో: ఎన్. శివన్నారాయణ

"సాంప్రదాయం కూడా తెలీదు....సంపాదనమీద మహాశయా!"

"చెప్పారుకారు!"

వైఖరి తెలిసీ వొదల్లేదు పరిమళ.

"నిజానికి చెప్పుకోలేనంత దాకా!"

"పెద్ద క్రాస్‌వర్డ్ పజిల్!"

"అనివార్య కారణాలవల్ల బహుమతులు ప్రకటించలేకపోతున్నాం!"

నవ్వులు! నవ్వులు! నవ్వులు!

"పెన్....కామిలిన్ పెన్....వాట్హాపెండ్ టు మై బిలవెడ్ పెన్?!"

ఆకస్మికంగా స్వర్ణ చూపించిన కంగారు. అటూ యిటూ మసలుతూ కాస్సేపు వెతుకులాట.

"వినాయక చవితినాడు చంద్రుణ్ణి చూపిన దోషివి?"

పరిమళ కాళ్ళ కిందకి దొర్లిపోయి దొరికిన పెన్‌తీసి వాలెట్‌లో వేసుకుంటో కొంటెగా ముక్కూ పెదిమలు చిట్లించి చూపింది రవణకేసి స్వర్ణ.

"కాఫీ షేర్ చేస్తారా?"

అన్నది సుబ్బలక్ష్మి ఫ్లాస్క్ మూత తెరుస్తో.

"ఆడపిల్లలు కాఫీకి పిలిస్తే కాదనడమా?!"

"స్వచ్ఛమైన హోటల్ తయారీ యనే హామీ!"

"హతోస్మి!"

కాఫీలు సేవించడం పూర్తయి విశ్రాంతిగా కిటికీలోంచి బైటికి చూస్తో అంది భారతి.

"వెన్నెల చాలా అజ్ఞానంగా వుంది కదూ?!"

మామూలు భాగోతం




"నిజానికి జ్ఞానమైందే వెన్నెల!"

రమణ రేగడిరంగు కళ్ళల్లోకి జిజ్ఞాసగా తల పంకించింది సీత.

"ఈ వీధిని యింత జ్ఞానంగా వెలిగించ గల మరో వెలుగేముంది?"

"కవిత్వం రాస్తారనుకుంటాను!"

"కళలు చాలా! .... కాకపోతే యేదీ సమగ్రంకాదు!" పెదిమలకి ముక్కుకి మధ్య నిలువుగా గుప్పిట చుట్టి బరువుగా నిశ్వసించాడు.

"ఉహూఁ!" అంది స్వర్ణ.

"సృష్టిలో సౌందర్యం వుందంటారా?"

"ప్రధానంగా వ్యక్తిగతం."

"నదులు కొండలు చంద్రుడు పుష్పాలు వృక్షాలు వుషోదయం సంధ్యారాగం రంగు రంగుల పిట్టలు అందరికీ అందంగా తోస్తాయి మరి!"

"అనాదిగా మానవుడు సుందర వస్తు సామగ్రిగా కొన్నిటిని యెంచుతూ వచ్చాడు."

"తదితరంలో సౌందర్యం లేకనే గుర్తింపబడం లేదేమో వాస్తవానికి?"

"ఎన్నిక చేసినట్లు చెప్పబడే వాటిని గూడా చూచి ఆనందించలేని వారున్నారు. దానిమాటేమిటి?"

"జన్మతః జడత్వం కావచ్చు."

"అంటే స్వభావానికి ఆమోద ముద్ర స్తున్నట్లే గదా! అందుకే యెమర్సన్ ంటాడు సృష్టి అంతా అందమైందే దృష్టి స్యమైతే!"

అతడితో ముడిపడిన సందడి వాదులకో ట్లనిపించే కవళిక ఆ ఆడపిల్లల మొగాల్లో.

అరిచేతుల మధ్య కాపాడుకోవాల్సిన ంలా వారిమధ్య అతను.

"మొత్తానికి మాటకారులు!"

"జీవితమంటే మాటలు కాదంటారు.... ం నాకు మిగిలిందదే!"

"ఎందుకా యోగముద్ర?"

"రాగంలో యధార్థం నాకనుభవ యోగ్యం ేదు గనక!"

"భగ్నప్రేమికులా?!"

"మాజీ అనండి, సరిగ్గా వుంటుంది."

"ఆ రెంటికి తేడా యేవిఁటో?"

"మీ మనసు పోల్చుకోగలిగినంత!"

"మీ మాట కచేరికి నూటొక్క అభినందనలు!"

"మీ పాటకచేరికి నూటరెండు అభ్యర్థనలు!"

కంపార్ట్‌మెంటంతటికీ నవ్వొక్క చేతి కి పోయింది చాలా క్షణాలు.

"ఓ పాట పాడండి!"

కళ్ళద్దాలు తీసి మోకాలి మీద వెల్లకిలా ట్టిస్తో పలికాడు రవణ ఆనంద కేసి.

"నా పాండిత్యం గాత్రంకాదు వాద్యం!"

"అందుకే పాడమంటున్నాను."

"ఏమిటి పాడను!" తల పైకెత్తి అలవోకగా తర్జనితో పెదిమల మీద తాటిస్తో స్వగతంగా అంది ఆనంద.

"మీ మనసు."

కాటుక హద్దుల కళ్ళ కిందుగా రమణకేసి ఓ మారు చూసి అనుకుంది.

'నిదురించే తోటలోకి పాట వొకటి వొచ్చింది....'

ఆఖరి చరణం సమయానికి గుర్తురాక కూనిరాగానికి అనువదించి ముగించింది.

"ఆ బొంగురుదనం మీ కంఠానికో గుర్తింపు."

లేతగాలికి ఏకాంతంగా చలించే గడ్డిపోచలా ఆనందకంటి తుదల్లో చిన్న కృతజ్ఞతా రచన రవణ వ్యాఖ్యకి.

"నిజానికి ఆ పాట-భావం-రాగం నావి!"

కళ్ళమీంచి గెడ్డం అంచుకు అరచేతిని అదిమి రాస్తో అన్నాడు రవణ.

ఆ మాటకు - పొడిగొంతునణచుకుంటో పలికిన తీరుకు ఆ భంగిమకు-ఆరుగురు ఆడపిల్లల రెప్పపడని నదరైన చూపుల సంతకాలు క్షణికంగా.

ఆపై మాటల్లేవు. మనసూ అది చవి చూసిన ఆర్ద్రిత తప్ప.

బలవంతంగా ఏ పరాకునో మాగన్ను పడింది.

నిర్నిమేష నీల లోచనిలా వెలుగుతోన్న దీపం వెలుతురున నిశ్శబ్దంగా జోగుతోంది కంపార్ట్‌మెంట్, చల్లగాలి జోలపాటయై.

* * *

వెనక్కి ముందుకి ఓమారు గునిసి ఆగింది రైలు ఏదో స్టేషన్లో.

కన్నుల వాలిన మగత విడింది కుదుపుకు. రేడియం డయల్ వాచీ మధ్యరాత్రికి సాక్ష్యం పలికింది. కంపార్ట్‌మెంట్ బైట చిన్న సైజు కేకలకి చూపులు తెలివి తెచ్చుకున్నాయి.

కలతపోయిన కళ్ళు వెలితిని గుర్తించాయి. రవణ లేడు! కనుచూపు మేర ప్లాట్‌ఫారం మీద యెక్కడా అతడి ఆనవాలు దొరకలేదు. ఆశ్చర్యానికి అయోమయానికి ప్రతీకలయ్యారు ఆరుగురూ.

ట్రైన్ కదిల్చింది నంగనాచిలా.

అతను కూర్చొని వెళ్ళిన చోటులోంచి నాలుగు మడతల కాగితం యెగిరొచ్చి సీత పాదాలముందు పడింది గాలి విసురుకి.

అస్తవ్యస్త పిరాగ్రాతలోకి ఆరు జతల

కాటుక కళ్ళు అరాటంతో ముమ్మరిం ాయి. 'మేరే దోస్త్!

ఎన్ని మాటలు! ఎలాటి దర ిసాలు! ఎంత చమత్కారం! వెలిపి యెంత ్పందన పోగవడం మనమ! — యేమిటి ివించి రుణం తీర్చుకోడం!!

వ ర్తవర్ణ కదంబంలాటి జీవిత ్యాకి కల్పి మధువుగట్టటానికి అలప ు పడ్డ వాణ్ని. మతకరంగు కాగితాలమధ్య ార్ప న్ కాపీలు తీపే గౌరవపీయ బంట్రోతు ్రభు త్వానికి శాకట్టు వడ్డవాణ్ని!

జీవితం వట్టవంత రసమయత ావుకత వరదా నా గుండెలపిండా. అభిరుచి ల ఆడ పిల్లమధ్య ఏవేవో తెలివి తేట విర చిమ్ముతూ తెగువగా అందంగా అ ిదంగా చిలిపిగా తుళ్ళుతూ పేలుతూ ఒకి ్షణం గ్లామర్‌గా వెలిగిపోవాలని, వాళ్ళ ఆ ధనలో పూసిరాడక చచ్చిబతకాలని ఓ పిచ్చి కోరిక!

ఆ తప్ప అవకాశం దొరకని ి కోమల జీవితవట్టాల్ని భ్రమించడానికే ాజీపడి పోయాపింతదాకా. కానీ జనతా తరగతి టిక్కట్టుతో ఫస్ట్‌క్లాస్‌లో జొ బడగల సాహసం నాకుందని నేనెప్పుడూ ఊ హించ లేదు. ఈ సామాన్యుడి కామన ం సమ తంలో వర్తిల్లి ముగింపు చూడ లిగింది రాత్రి!

నా డైరీలో ఓ పేజీ మీరు వే కచేసిన తర్వాత. కాకపోతే ఆ డైరీ కొనుక ్ డానికి కూడా నోయని బ్రతుకు పరిస్థితులు. ఫరవా లేదు నా గుండెల్లోనే తవివితీరా రాసు ంటాను మిమ్మల్ని మెచ్చగా!

థాంక్యూ వెరీమచ్!

— ఆ ఆఖరి వాక్యం కింద న ఆన వాలుగా విడిచిన మూడక్షరాల పొడి ్‌వ్రాలు ఆ ఆడపిల్లల కాటుకరెప్పల మాటు తడిసి ముద్దయి అవ్యక్తానుభూతిగా ్రస ించింది. కొంతకు తూకానికి అందని అ ంతా ఏ మంత వదిలం కావాలో తెలీక య తనపడి పోయింది.

పుంజుకున్న వేగంతో ఎక్స్‌ప్రె పుధృ తంగా పట్టాలమీద రొదపెడుతూ ాసుకు పోతోంది.

ప్రాణంగల మౌనం ఆ కంపార్ట్ ంట్‌న జ్ఞాపకాల పరిమళాన్ని నెమరేయిస్ మధు రంగా వేధిస్తోంది.

# రోచిర్గీతం

గుత్తులు గుత్తులుగా విరగబూసిన చీకట్లు
గుబురు గుబురుగా ఇరులు పెరిగిన వాకిట్లు
అవనిలో నిండి ఆకాశాన్ని ముట్టిన అంధకారం
అఖిల జగాన్ని చుట్టిన అనంత తమోపారావారం
స్వాంతంలో, ప్రతిప్రాంతంలో ధ్వాంతం కురిసి
నిశిలో, అమవసలో నిట్టూర్చే మనిషి......
ఇంకా—
అన్ని దిక్కులనుండీ ఊటలు ఊటలుగా చీకటి
కన్ను పొడుచుకున్నా కానరాని ఆవలి తటి...
ఇదంతా నిన్నటిదాక
కానీ ఇవ్వాళ—
కారే కాంతిపాతంలో తడిసి తడిసి
వెలుగు ముద్దలా జగత్తు
వెండి చాపలా వియత్తు
ప్రతిమనిషీ పాలనురగ,
ప్రతి ఎదలో వెలుగు తరగ.

నేనైతే—
వడబోసిన వెన్నెలను ఒడలంతా పులుముకొని
కడవలకొద్దీ వెలుగును గటగటా త్రాగేశాను.
ఇప్పుడు—
నా గుండె ఒక వెలుగు కుండ,
నా మెడలో కిరణాల దండ
జాలువారే వెన్నెలలు ఎదమీదికి ఎగబ్రాకి
మెల్లగా...చల్లగా...ఒంటినిండా పారి...
కళ్ళనిండా పేరి...
నా తనువులో, అణువణువులో ఇప్పుడు
రోచిస్సుల, తేజస్సుల జలపాతాల చప్పుడు.
నన్ను గిల్లితే వెన్నెల బొట్లు బొట్లుగా కారుతుంది,
సన్నగిల్లని ఏకధారగా ఎల్లప్పుడూ పారుతుంది.
ఈ దీపావళి నిజంగా...ఒక కాంతిధ్వజంగా...
వేకువ కిరణాలను గుప్పింది,
వెలుగుకు బంధాలను విప్పింది
అందుకే ఈవేళ, ఎక్కడ చూసినా ద్యుతులు,
అందరి ఎదల్లోనూ అసంఖ్యాకంగా ఆనందపు శ్రుతులు.

—డా॥ నాగరాజు సురేంద్ర